# 39. (103)

"…..దేవ దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి" కీర్తనలు 136:2

పల్లవి: దేవ దేవుని కొనియాడెదము  అవిరత త్రియేకుని స్తోత్రింతుము

అ॥ప॥ ఏపుగా దయాళుని పొగడెదము  పాప పరిహారుని పాడెదము ॥దేవ॥

1. దూతలు స్తుతించు మహోన్నతుడు కన్య మరియయందు జన్మించెను
   మహియందు చీకటి పోగొట్టి ఇహపర సుఖముల దయచేసెను ॥దేవ॥
2. పాప శాపమును తీర్చను పాట్లు పడెను దేవ గొఱ్ఱెపిల్ల
   హా మంచి గొఱ్ఱెల బోయడే ప్రాణము నిచ్చెను మనకై ॥దేవ॥
3. పాపముల కడిగి రక్షించెను కృపనిచ్చె వేచి యుండుటకై
   వైరిని జయింపను శక్తి నిచ్చెను  రులకు భాగ్యము నందించెను ॥దేవ॥
4. ఆకాశము నుండి దిగివచ్చును లోకమున్ న్యాయము తీర్చుటకై
   ఆయత్తముగ కాచి యుండెదము పాయక వివేక కన్యలవలె ॥దేవ॥
5. తన స్వరూపము నే దాల్చను ఆయనే నా రూపము దాల్చెన్
   దాసుడనగు నన్ను రక్షింపన్ యేసు నరరూపము దాల్చెన్ ॥దేవ॥
6. పాతాళలోకము కూల్చవచ్చెన్ జాతి యడ్డుగోడ పడగొట్టెను
   నిత్యజీవంబు నియ్యను వచ్చెను నీతి సూర్యుడు ప్రభు యేసువే ॥దేవ॥
7. హల్లెలూయ పాడి ఆర్భటింతుము హర్షముతో యేసున్ చాటెదము
   బలుడైన తండ్రిని కీర్తింతుము విలువ శుద్ధాత్మను శ్లాఘింతుము ॥దేవ॥